

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 242 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం, 01, ఆగస్టు 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# రాజీలేని పోరాటం.. రంగనాధునికి సొంతం!






ప్రభుత్వ భూములకు ప్రాణం పోసిన ఏవీ రంగనాథ్ ఐపీఎస్

హైడ్రా ఆదర్శానికి భూకబ్జాదారులతో అవమానం

హైడ్రాపై న్యాయమూర్తికి ఎందుకంత కోపం

వేలకోట్ల భూములు కబ్జాలు పెడితే మౌనం వహించాలా

ఐజి రంగనాథ్ ను అవమానిస్తే హైడ్రా అవమానించినట్టే

సుప్రీం కోర్ట్ న్యాయవాదులు వామన రావు దంపతుల హత్య కేసు ఏమైనట్టు

ప్రైవేట్ భూకబ్జాదారులపై న్యాయమూర్తికి అంత ప్రేమ ఎందుకు

కోర్టు ధిక్కరణ కేసులు వేసింది సామాన్యుల భూకబ్జాదారులా

ఐజి రంగనాథ్ ను తొలగిస్తే సీఎంను అవమానించినట్లే

ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండాల్సిన న్యాయస్థానాలు ఎవరిని ప్రోత్సహిస్తున్నాయి

న్యాయస్థానాల లోసుగులను క్యాప్చర్ చేసుకుంటున్న భూకబ్జాదారులు

డాక్టర్ బరిగెల శివ

ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం హైడ్రా చేపడుతున్న చర్యలను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని డాక్టర్ బరిగెల శివ ఆరోపించారు. హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్‌పై జరుగుతున్న విమర్శలు వ్యక్తిగతంగా కాకుండా ప్రభుత్వ వ్యవస్థను లక్ష్యంగా చేసుకున్నవేనని అన్నారు. భూకబ్జాదారుల ప్రయోజనాల కోసమే కొందరు సంస్థపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల రక్షణలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. వేల ఎకరాల భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడంలో సంస్థ విజయం సాధించిందన్నారు. న్యాయవ్యవస్థ తటస్థంగా వ్యవహరించి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. హైడ్రా పనితీరుపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని తెలిపారు. ప్రభుత్వం హైడ్రాకు అండగా నిలవాలని డాక్టర్ బరిగెల శివ కోరారు.

- హైదరాబాద్, జై భీమ్ డెస్క్

2



## మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీజీ

ప్రధాని ట్వీట్‌ను రీ ట్వీట్ చేసిన చంద్రబాబు

అమరావతి,జులై 31(జై భీమ్ న్యూస్): ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మితమైన ఈ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. 'రేపు భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తున్నాం' అంటూ ఏపీ పర్యటనపై ఎక్స్‌లో ప్రధాని పోస్ట్ చేశారు. ఉత్తరాంధ్రకు మౌలిక సదుపాయాల కల్పనలో కీలక అడుగు పడుతోందని చెప్పారు. ప్రధాని పోస్ట్‌ను ట్రాక్ చేస్తూ సీఎం చంద్రబాబు రీ పోస్ట్ చేశారు. 'ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది... మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీ జీ' అంటూ పోస్టు చేశారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని, ఉత్తరాంధ్రకు గేట్‌వేగా భోగాపురం ఎయిర్‌పోర్టు నిలుస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.



## భోగాపురానికి ఎయిరిండియా షెడ్యూల్ ప్రకటన

అమరావతి,జులై 31(జై భీమ్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్న భోగాపురం ఎయిర్‌పోర్టులో ఆగస్టు 17 నుంచి విమానాల రాకపోకలు మొదలవుతాయి. ఈ నేపథ్యంలో ఎయిరిండియా అక్టోబర్ 24 వరకు ఫ్లైట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్-భోగాపురం మధ్య రోజుకు 5 సర్వీసులు, బెంగళూరు-భోగాపురం మధ్య రోజుకు రెండు సర్వీసులతో పాటు, ఆది, శుక్రవారాలు మినహా మిగిలిన 5 రోజులు మరో సర్వీసును నడుపుతామన్నారు. విజయవాడ-భోగాపురం మధ్య రోజుకు 4 సర్వీసులు నడపనున్నట్లు ఎయిరిండియా తెలిపింది.



## ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత

డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ

స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

6

## పెద్ది అంతిమయాత్రలో జనసందోహం

ముగిసిన పెద్ది అంతక్రియలు

కన్నీటి పర్యంతమైన నర్సంపేట ప్రాంతం

పెద్ది భౌతికగాయాన్ని చివరిసారిగా చూసేందుకు బారులు తీరిన జనం

పేదవాడిగా జన్మించి పేదవాడిగానే మరణించిన ప్రధాన రాజకీయ నేత

పెద్ది రాజకీయ సేవలు పేద ప్రజల గుండెలను కదిలించాయి

పెద్ది హత్యక్రియల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ప్రధాన నాయకులు : డాక్టర్ బరిగెల శివ

3



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# అవార్డులు ప్రజాసేవకు ఆదర్శం

**డాక్టర్ అనితా రెడ్డికి సద్గురు సేవారత్న అవార్డు-2026**
**ఆవార్డుల వేటలో దూసుకుపోతున్న డాక్టర్ అనిత రెడ్డి**
**ప్రజాసేవలో కనపరిచే నిజాయితీ అవార్డుల పంట పండిస్తుంది**
**డాక్టర్ అనిత రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్న మహిళా మణులు**




MANAM FOUNDATION
(NGO Darpan Portal Registered (NITI Aayog, Government of India))
An ISO 9001:2015 Certified Organization
GLOBAL HUMAN RIGHTS & ANTI CORRUPTION & CONSUMER PROTECTION COUNCIL OF INDIA TRUST
GURU PURNIMA SPECIAL HONOUR & APPRECIATION CERTIFICATE
"SADGURU SEVA RATNA AWARD – 2026"
THIS CERTIFICATE IS PROUDLY PRESENTED TO
Smt. DR. KARUKALA ANITHA REDDY
Telangana State Eminent Honorary Patron - Women & Social Welfare (GHRACCPCIT)
In recognition of your outstanding contributions towards spiritual values, humanitarian service, religious awareness, and the welfare of society, we are pless pleased and honored to present you with the "Sadguru Seva Ratna Award – 2026" on the auspicious occasion of Guru Purnima.
Your guidance, dedication to moral values, and selfless service have become a source of inspiration and an exemplary model for society. Your commitment to enlightening lives and promoting righteousness is highly appreciated and commendable.
We sincerely wish that your noble journey of service continues to reach greater heights and bring positive transformation to many more lives.
"Guru Brahma, Guru Vishnu, Guru Devo Maheshwara"
"The Guru is the Creator, the Preserver, and the Supreme Divine."
Date: 29 - 07 - 2026
Place:
ISO 9001:2015 CERTIFIED
Signature of the President
Dr. K. Chakravarthi, Advocate
Founder & Chairman, Manam Foundation
Global Human Rights & Anti Corruption & Consumer Protection Council of India Trust

**హన్మకొండ జై భీమ్ న్యూస్ :**

మనం ఫౌండేషన్ సంస్థ వారు అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, గ్లోబల్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్, కన్జ్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎమినెంట్ హనరరీ ప్యాట్రన్ డాక్టర్ అనితా రెడ్డి అత్యుత్తమ సమాజ సేవను గుర్తించి సద్గురు సేవరత్న అవార్డును అందించడం జరిగింది, ఆ సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ మనుష్యులు, సమాజంలో అజ్ఞజనమనే అంధకారాన్ని తొలగించి, జ్ఞనాన్ని వెలుగుని మాటల ద్వారా కానీ చేతల ద్వారా కానీ చేసి చూపిస్తూ మనుష్యులను, సమాజాన్ని మంచి వైపు, మంచి మార్పు కోసం పనిచేసే వారికి మా సంస్థ ద్వారా ఈ అవార్డు ను అందించి సత్కరిచుకొంటామని అలా ఈ రోజు ఈ సత్కారాన్ని, సర్టిఫికేట్ ను నిరంతరము సమాజ శ్రేయస్సు కోసం ,పేదల కోసం, విద్యార్థులకు జీవితవిలువలు, మంచి చెబుతూ మోటివేషనల్ స్పీకర్ గా గురువుగా వ్యవహరిస్తున్న డాక్టర్ అనితా రెడ్డి కి అందించామని సంస్థ నిర్వహకులు తెలిపారు, డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు లభించడం సంతోషంగా ఉందని, తోటి వారికి సాయం చేయడం, సమాజ శ్రేయస్సుకోరే కార్యక్రమాలలో పాల్గొనడం చాలా తృప్తిగా ఉంటుందని, సమాజ సేవ దైవ సేవ అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. - డాక్టర్ అనితా రెడ్డి, అనురాగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల్లో పేలని తుపాకులు..!

**అధికారిక అంత్యక్రియలపై అసమ్మతి సెగలు.**
**పెద్దికి జరిగిన అవమానం ఉద్యమకారులను నిరాశపరచింది.**
**తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరిపై విమర్శలు.**



**నర్సంపేట జై భీమ్ న్యూస్ :-**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పెద్ది సుదర్శన్ రెడ్డికి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని ప్రభుత్వం చివరి నిమిషంలో ప్రకటించినప్పటికీ, ఆ లాంఛనాల అమలులో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంత్యక్రియల సందర్భంగా గౌరవ సూచకంగా నిర్వహించాల్సిన తుపాకీ వందనం (గన్ సెల్యూట్ ) సమయంలో తుపాకులు పేలకపోవడం అక్కడున్న కుటుంబ సభ్యులు, అభిమానులు, ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. రాష్ట్ర స్థాయి నాయకుడికి ఇవ్వాల్సిన అధికారిక గౌరవం సక్రమంగా నిర్వహించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారిక లాంఛనాలు ప్రకటించడం మాత్రమే కాకుండా,వాటిని పూర్తి స్థాయిలో,ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు. చివరి వీడ్కోలు సందర్భంలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని, దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి తగిన గౌరవం దక్కలేదని భావిస్తున్న అభిమానులు, ఉద్యమకారులు ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మహారాష్ట్రలో పెను విషాదం

ముంబై,జూలై31(జై భీమ్ న్యూస్): మహారాష్ట్రలో పెను విషాదం చోటుచేసుకుంది. వరద నీటిలో కారు కొట్టుకుపోయిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. తల్లీకూతుళ్లు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం యవాత్మాల్ జిల్లాకు చెందిన అవినాష్ ఖందారే ఫ్యామిలీ కారులో అహిల్యానగర్‌లోని 'లోని' ప్రాంతానికి బయలుదేరింది. భారీ వర్షాల కారణంగా ధార్మా ఏరియాలో కుప్తీ నది పోటెత్తడంతో.. వరద నీరు అక్కడి ఓ బ్రిడ్జిపైకి వచ్చేసింది. కారు నడుపుతున్న అవినాష్ ఆ వరద నీటిని తక్కువ అంచనా వేశాడు. కారును బ్రిడ్జి మీదకు పోనిచ్చాడు. కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. ఆ సమయంలో కారులో అవినాష్‌తో పాటు అతడి భార్య మాధవి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అందరూ నీటిలో కొట్టుకుపోయారు.

# రాజీలేని పోరాటం రంగనాథునికే సొంతం






**ప్రభుత్వ భూములకు ప్రాణం పోసిన ఏవీ రంగనాథ్ ఐపీఎస్**
**హైడ్రా ఆదర్శానికి భూకబ్జాదారులతో అవమానం**
**హైడ్రాపై న్యాయమూర్తికి ఎందుకంత కోపం**
**వేలకోట్ల భూములు కబ్జాలు పెడితే మౌనం వహించాలా**
**ఐజి రంగనాథ్ ను అవమానిస్తే హైడ్రా అవమానించినట్టే**
**సుప్రీం కోర్ట్ న్యాయవాదులు వామన రావు దంపతుల హత్య కేసు ఏమైనట్టు**
**ప్రైవేట్ భూకబ్జాదారులపై న్యాయమూర్తికి అంత ప్రేమ ఎందుకు**
**కోర్టు ధిక్కరణ కేసులు వేసింది సామాన్యుల భూకబ్జాదారులా**
**ఐజి రంగనాథ్ ను తొలగిస్తే సీఎంను అవమానించినట్లే**
**ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండాల్సిన న్యాయస్థానాలు ఎవరిని ప్రోత్సహిస్తున్నాయి**
**న్యాయస్థానాల లోసుగులను క్యాప్చర్ చేసుకుంటున్న భూకబ్జాదారులు**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

ఆదర్శవంతమైన అభివృద్ధికి ఆటంకాలు సృష్టించడం తగదని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. హైడ్రా సంస్థ పట్ల ప్రభుత్వానికి ప్రజలకు ఒక రకమైన స్పష్టతతో కూడిన అవగాహన ఏర్పడిందని తెలిపారు. హైడ్రా కమిషనర్ ఐజి ఏవి రంగనాథ్ ఐపీఎస్ పై రోజుకో రకమైన భిన్నాభిప్రాయాలతో అర్థంపర్థం లేని అవమానాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టు ధిక్కరణ కేసులంటూ ఐజి రంగనాథ్ ను పదేపదే అవమానించడం న్యాయస్థానాలకు తగదన్నారు. హైడ్రా ఘణ చరిత్రను ప్రతి ఒక్కరూ ఘనంగా చెప్పుకుంటుంటే అవమానాలను మాత్రం ఐజి రంగనాథ్ పై రుద్ది పలుమార్లు నిందలు వేయడం ఎవరి కుట్రలో భాగమో హైదరాబాద్ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. ఎంతో బలమైన కారణం ఉంటే తప్ప ఒక ఉన్నతధికారి పట్ల ఇంతలా వివక్షత చూపాల్సిందిపోయి తప్పుడు కోణాలను బూచిగా చూపిస్తూ ప్రభుత్వ సంస్థపై నిందలు వేయడం అన్ని సందర్భాల్లో సరైనది కాదన్నారు. హైడ్రా సృష్టించిన అద్భుతమైన సృష్టిలో రంగనాథుని పాత్ర లేనిదే ఇంత విశ్వఖ్యాతికి చెందిన ఆదరణ ఎలా సాధ్యమైందంటూ రంగనాథుని విమర్శించే విమర్శకులకు సూటిగా తెలియజేశారు. పలుకుబడి కలిగిన వ్యక్తులందరూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారా.... హైడ్రాను ప్రశ్నిస్తున్నారా.... రంగనాథుని టార్గెట్ చేస్తున్నారా.... క్లారిటీ లేకుండా పోతుందని అన్నారు. ఒక్కొక్క కరుడుగట్టిన భూకబ్జాదారులు హైడ్రా కమిషనర్ ఐజి రంగనాథ పై మూడేసి నాలుగేసి కేసులు వేయడంతో పాటు కాంటెంప్ట్ కేసులు వేస్తూ న్యాయస్థానాలను ఇంతలా ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారో వాటన్నిటిపై క్షేత్రస్థాయి విచారణ జరిగిన దాఖలాలు స్పష్టంగా కనిపించడం లేదన్నారు. కేవలం భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేసుకొని యదేచ్ఛగా భూ వ్యాపారాలు కొనసాగిస్తున్న సందర్భంలో వాటికి అడ్డుకట్ట వేస్తూ ఐజి రంగనాథ్ తన వ్యక్తిగత జీవితాన్ని రిస్క్ లో పడేసుకొని ప్రభుత్వ భూముల పట్ల అద్భుతమైన పోరాటం చేశారని అందులో భాగంగానే 3 వేలకు పైచిలుకు ఎకరాల భూమిని రెండు సంవత్సరాలలో హైడ్రా కాపాడగలిగిందంటే హైదరాబాద్ ఎజలు ప్రతి ఒక్కరు గమనించ బద్ధులై ఉండాలన్నారు. హైడ్రా సంస్థను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతలా ఆశామాసిగా స్థాపించలేదని ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదంతో విధివిధానాలను రూపొందించి నిర్మించిన సంగతిని ప్రతి ఒక్కరూ మర్చిపోకూడదన్నారు. భూకబ్జాదారుల తరఫున సహకరిస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులపై దురుసుగా మాట్లాడినంత మాత్రాన తప్పు నిజం అదే సందర్భంలో నిజం తప్పైపోదని వాస్తవ అవాస్తవాలను పసిగట్టాల్సిన బాధ్యతతో కూడిన లోతైన విచారణ అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ లో జరిగిన దుర్ఘటన నేటికీ తెలంగాణ ప్రజలను కలవరపెడుతుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయవాదులు వామన రావు దంపతులను నడిరోడ్డుపై కిరాతకంగా చంపాక అప్పటికప్పుడు ఉన్నత న్యాయస్థానం అట్టి కేసును సుమోటోగా స్వీకరించి కఠినంగా శిక్షించడం కోసం ఫాస్ట్ ట్రాక్ విచారణ చేపట్టినప్పటికి కేసు విచారణ పురోగతి మందకోడిగా సాగుతుందని తెలంగాణ ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో కేసులు పెండింగ్లో ఉంటుండగా వేల సంఖ్యలో ప్రధాన కేసులు నాన్చబడుతుండగా కేవలం హైడ్రా కమిషనర్ను మాత్రమే టార్గెట్ చేసుకోవడం వల్ల న్యాయమూర్తికి జరిగే ఉపయోగమేంటంటూ సూటిగా ప్రశ్నించారు. హైడ్రాను కొనసాగించండి అంటూ తెలుపుతూనే ఐజి రంగనాథును హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలంటూ పదేపదే ఆదేశించడం వెనకాల ఎవరి స్వలాభం దాగి ఉందో ఎటు అంతుచిక్కడం లేదన్నారు. కావాలని నిందలు వేయడం ఒకేత్తైతే కావాలనే నిందలు వేస్తుండడం మరొక ఎత్తులాగా భావించాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన విషయంలో ఎంతో తీరికలేని సమయాన్ని గడుపుతూ ఉంటుండగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు పాటించాలంటూ రెండవసారి సూచించడం దానిని ఎంతో సీరియస్గా తీసుకున్న తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాపై వస్తున్న విమర్శల పట్ల ఘాటుగా స్పందించడమే కాకుండా హైడ్రా నిర్వహిస్తున్న పనితనాన్ని, గొప్పతనాన్ని,మెచ్చుకోవడమే కాకుండా హైడ్రా విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును ఇప్పటికీ చూడలేదని సమయం తీసుకొని తీర్పును పరిశీలించాక తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామంటూ,అదే సందర్భంలో హైకోర్టు తీర్పును గౌరవిస్తామండి మీడియా ముఖంగా తెలియజేయడం యావత్ తెలంగాణ ప్రజల్ని ధైర్యపరచిందన్నారు. కారణాలు వెతుక్కుని అపనిందెల పాలు చేయడం కేవలం కరుడుగట్టిన,క్రూరమైన భూ కబ్జాదారులైన వ్యాపారస్తులకు మాత్రమే సాధ్యమవుతుందని హైడ్రా విషయంలో పక్కాగా అదే జరుగుతుందని ఒక్కానించి చెప్పారు.

**కబ్జాదారులే కమ్మనివాళ్ళా....**

భూకబ్జాదారులకు వత్తాసు పలకడం వింతగా ఉందని హైడ్రా విషయంలోలో అదే జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎంతటి కాసుల వర్షం కురిపించైనా హైడ్రా కమిషనర్ రంగనాథను పనిందలపాలు చేయాలని భూకబ్జాదారులు చేయుచున్న ప్రయత్నాలన్నీ పరాకాష్టకు చేరువయ్యాయన్నారు. హైడ్రా సమాజానికి నచ్చడం నచ్చకపోవడం ఏమీ ఉండదని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అనేది ప్రామాణికంగా తీసుకొని ముందుకు సాగుతుందని తెలిపారు. అందులో భాగంగా గమనించాల్సి వచ్చినప్పుడు ఈ ప్రభుత్వ సంస్థలలోనైనా అద్భుతమైన ఫలితాలు ప్రజలు ఆశించిన స్థాయి లాభాలు ఒక్కరోజుతో వచ్చేవి కాదని తరాల తరబడి పేరుకుపోయిన కబ్జాలన్నీ కూకటివేళ్లతో సహా పీకేస్తూ చెరువులు కాపాడడం ఎవరి అబ్బతరం కాదన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం బండ్రౌతులాగా పని చేయాలంటే బోలెడు అపనిందలు మోయాల్సి వస్తుందని హైడ్రా విషయంలో,హైడ్రా కమిషనర్ రంగనాథ్ విషయంలో అదే జరుగుతుందని తెలుపుతూ హైడ్రా స్థాపించబడిన మొదటి నుండి భూకబ్జాదారులు మీడియా ప్రతినిధులను సంప్రదిస్తూనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ రాజ్యాన్ని ప్రవేశపెట్టిందని ప్రజలను సాధారణ ప్రజల ఇళ్ళను కూల్చివేస్తున్నారంటూ చేస్తున్న బొమ్మల ప్రయత్నాలు హైదరాబాద్ ప్రభావం చూపలేకపోయాయని మరోవైపు హైడ్రా నిర్మిస్తున్న ప్రతిష్టాత్మకమైన ఫలితాల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన ఏర్పడి వందల సంఖ్యలో వేల సంఖ్యలో హైడ్రా కార్యాలయానికి ప్రజలవినతి పత్రాలు తీసుకొని రాగలుగుతున్నారని గర్వంగా చెప్పారు. అసమ్మతి ఆలోచనలను అనాలోచిత స్వభావాలను నమ్మడంలో పూర్తిగా నిమగ్నమైపోయిన బడా భూ కబ్జాదారులు హైడ్రా నుండి బయటపడడానికి ఏమాత్రం ప్రయత్నాలు చేయడం లేదని కేవలం హైడ్రా కమిషనర్ గా ఐజి ఏవి రంగనాథ్ ను తొలగింప చేస్తే వాళ్ళు చేసుకున్న కబ్జాలకు తిరుగుండదని భావిస్తున్న కుట్రలో భాగంగానే "కరుకైన" ప్రయత్నాలకు సిద్ధపడ్డారని హెచ్చరించారు. హైడ్రా స్వాభావికమైన నిర్ణయాలను మార్చడం ఎవ్వరి తరం కాదని కేవలం ప్రభుత్వ భూములను రక్షించడం కోసం ఇంతలా తీవ్రంగా శ్రమిస్తున్న హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథును ఇటు భూ కబ్జాదారులు అటు మీడియా ప్రతినిధులు వెంటాడుతున్నారని కోర్టు ఆదేశాలను ఆసరాగా చేసుకుని ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు పనికిమాలిన సంభాషణలతో హైడ్రా కమిషనర్ పై పదేపదే ఆక్రోషం వెళ్లగకుతున్నారని హెచ్చరించారు. తెలివిలేని దద్దమ్మలంతా మీడియా ముసుగులో హైడ్రాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ తెలంగాణ సమాజాన్ని హైదరాబాద్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వాళ్లకు హైడ్రా ఎన్ని అద్భుతాలు సృష్టించిన అవన్నీ వ్యతిరేకంగానే కనిపిస్తాయని అలాంటి వాళ్ళందరూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 సంవత్సరాలుగా సాధారణ ప్రజలు లెఫ్ట్ ఆర్గనైజేషన్ పేరు చెప్పుకొని వేల ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకోగా తెలంగాణలో చాలా ప్రాంతాల్లో రాత్రికి రాత్రి గుడిసెలను తొలగించి ప్రభుత్వ స్థలాలను లాక్కున్న సందర్భాలు కోకోల్లలం కలవని వాటిని చూపించడంలో మీడియా ఉచ్చుకతను చూపడం లేదన్నారు. ప్రభుత్వ స్థలాలను రక్షించడం ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న హైడ్రాకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు కరుడుగట్టిన భూకబ్జాదారులతో ఎప్పుడో ఒకప్పుడు సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిసినప్పటికీ ఇప్పటికే హైడ్రా కావాల్సినంత అభివృద్ధిని చేసి చూపించిందన్నారు. సుమారుగా 1 లక్ష 50 కోట్ల రూపాయల ఆస్తులను భూకబ్జాదారుల చెర నుండి భూకబ్జాదారుల కబంధహస్తాల నుండి హైడ్రా రక్షించగలగడం చరిత్రపుటల్లో నిలిచిపోయే అద్భుత ఘట్టం అన్నారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభించినది మొదలుకొని రాష్ట్రం సాధించే వరకు 1969 లో సుమారు 369 మంది 2019 నుండి 2014 వరకు మార్గ 1200 మంది తెలంగాణ వాదులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అదేవిధంగా హైడ్రా ప్రారంభంలో చెరువులను రక్షించే క్రమంలో కొంత అసమ్మతి వెసులుబాటు కలిగినప్పటికిని రాను రాను ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలతో హైదరాబాద్ పూర్తిస్థాయి ప్రభుత్వ ఆస్తుల రక్షణ అభివృద్ధి వేగం పెరగడమే కాకుండా వేల సంఖ్యలో పేద ప్రజలు హైడ్రాను ఆశ్రయిస్తూ ప్రభుత్వ భూములను రక్షించాలని స్వయంగా వినతి పత్రాలు ఇచ్చే స్థాయికి హైడ్రాపై పూర్తి విశ్వాసంతో కూడిన నమ్మకం ప్రజల్లో పెరిగిపోయిందన్నారు. హైడ్రా రక్షించిన చెరువులన్నీ సుందరీకరణగా మారిపోయి హైదరాబాద్ రూప రేఖల్ని మార్చేస్తుంటే ఉన్నత న్యాయస్థానంలో ఏసీల కింద కూర్చుండి సీరియస్ ఆదేశాలు అంటూ ప్రభుత్వాన్ని, సిఎస్ ను క్రమం తప్పని ఆదేశాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ అసంస్కారవంతమైన నిర్ణయాలతో నిరంతరం నిజాయితీతో పనిచేస్తున్న హైడ్రా కమిషనర్ బాధ్యతల నుండి ఐజి రంగనాథును తొలగించే వరకు ఇటు భూకబ్జాదారులు అట న్యాయస్థానం మరోవైపు హైడ్రాపై కక్షను ప్రదర్శిస్తున్న మీడియా పదేపదే హైడ్రా అభివృద్ధిపై దాడులు చేస్తూ ప్రభుత్వ సంస్థపై అసమ్మతి సెగలను గుప్పిస్తుందని వాటన్నిటి నుండి హైడ్రాను హైడ్రా కమిషనర్ ఐజి రంగనాథును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో ఉందన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథును అకారణంగా తప్పు పట్టడానికి ప్రయత్నం చేస్తున్న ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి ఇటు ప్రభుత్వాన్ని అటు ముఖ్యమంత్రిని మరోవైపు హైడ్రాను హైదరాబాద్ ప్రజల దృష్టిలో తప్పుడుగా చూపించాలనే తీవ్రమైన కుట్రలను అవలంబిస్తున్నట్లుగా కనిపిస్తుందని అన్నారు. హైదరాబాద్ ప్రజల ఆలోచనలకు విభిన్నమైన నిర్ణయాలతో హైడ్రా తాగిడిని అడ్డుపడుతూ ఫైడ్రా సృష్టిస్తున్న భూ రక్షణకు పూర్తిస్థాయిలో ఆటంకాలు కల్పిస్తూ జరుగుతున్న కుట్రలన్నీ ఒక్కసారి పటాపంచలైపోవాలని అన్నారు. ఏది ఆదర్శమో,ఏది దురాదర్షమో పసిగట్టలేని స్థితిలో న్యాయస్థానాలు తప్పుదోవ పడుతున్నాయంటే భారత రాజ్యాంగానికి రక్షణ ఎలా దొరుకుతుందంటూ సూటిగా నిలదీశారు. ఏది ఏమైనా ఎలాంటి తప్పుకు పాల్పడని హైడ్రా సంస్థ,ఎలాంటి తప్పులకు పాల్పడని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్,జబర్దస్తీ గా ప్రభుత్వ భూములను చెరువుల పరిరక్షణను కాపాడడంలో శక్తి వంచన లేని కృషిని కనపరుస్తుండగా వాటిని పూర్తిస్థాయిలో పరిగణలోకి తీసుకొని అభినందించాల్సింది పోయి, ఆదరించాల్సింది పోయి కరుడుగట్టిన భూకబ్జాదారులతో చేతులు కలిపి కమ్మని సంపాదన కోసం కళ్ళు మూసుకొని హైడ్రాకు వ్యతిరేకంగా నిలుస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అందరు ఊహించినంత ఆషామాషి వాళ్లు కాదని హైడ్రా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంతటి స్పష్టతతో ఉన్నారో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ విషయంలో కూడా అంతే స్పష్టతతో ఉన్నారని ఉన్నత న్యాయస్థానం ఆదేశించిన ఆదేశాలను అవసరమైతే క్యాబినెట్ తీర్పుతో తిప్పికొడుతూ హైడ్రాను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథును కరుడుగట్టిన భూకబ్జాదారుల చేతిలో నుండి కరుడుగట్టిన భూకబ్జాదారుల కుట్రాలలో నుండి కాపాడుకొని తీరగలరని సంపూర్ణ విశ్వాసాన్ని తెలియజేస్తున్నామన్నారు.



# పెద్ది అంతిమయాత్రలో జనసందోహం





**ముగిసిన పెద్ది అంతక్రియలు**

**కన్నీటి పర్యంతమైన నర్సంపేట ప్రాంతం**

**పెద్ది భౌతికగాయాన్ని చివరిసారిగా చూసేందుకు బారులు తీరిన జనం**

**పేదవాడిగా జన్మించి పేదవాడిగానే మరణించిన ప్రధాన రాజకీయ నేత**

**పెద్ది రాజకీయ సేవలు పేద ప్రజల గుండెలను కదిలించాయి**

**పెద్ది హత్యక్రియల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ప్రధాన నాయకులు : డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్**

కిక్కిరిసిన జనసంద్రోహం మధ్యలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలు ముగిసాయని డాక్టర్ బరిగెల శివ తెలిపారు.తన అభిమాన రాజకీయ నేతలు చివరిసారిగా చూసుకునేందుకు బారులు తీరిన జనాన్ని కార్యకర్తలను ఉద్యమకారులను చూసి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్నీటి పర్యాంతం అయ్యిందని పేర్కొన్నారు.రాజకీయ సేవలో రాజనీతిని ప్రదర్శించిన పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలు జరుగుతుండగా నల్లబెల్లి ప్రాంతమంతా జనంతో నిండిపోయిందని గర్వంగా చెప్పారు.ఒక రాజకీయ నేతను చివరిసారిగా చూసేందుకు ఇంతలా చేరి వచ్చిన జనాన్ని చూసి పెద్ది చావు కూడా బాధపడేలా చేసిందన్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి తన రాజకీయ జీవితంలో నామమాత్రపు ప్రజాసేవను ఎప్పుడూ కొనసాగించలేదని ప్రభావితంతో కూడిన ప్రజాసేవను మాత్రమే కనపరచారని అంత్యక్రియల్లో బాగంగా ప్రజలు చూపించిన ఆదరణ స్పష్టం చేసిందన్నారు.తనకొండంత ధైర్యాన్ని పోగొట్టుకున్న పెద్ది స్వప్నకు తన పిల్లలకు బీఆర్ఎస్ పార్టీ ఇన్ని విధాలుగా అండదండలుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇవ్వడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారన్నారు.పార్టీలకు అతీతంగా పెద్దిపై అభిమానాన్ని కనపరచిన వేలాదిమంది లక్షలాదిమంది కోట్లాదిమంది ప్రజలు తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకొని వాళ్ళ అభిమానాన్ని చాటుకున్నారన్నారు.రాష్ట్ర తెలంగాణ సోషల్ మీడియాలో ఒక్కసారిగా షేర్ చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల వార్త చరిత్ర సృష్టించిందన్నారు.నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ తమ పెద్దదిక్కును కోల్పోయామని మనోవేదన చెందుతున్నారని తెలిపారు.పోరాటాలకు మారుపేరుగా నిలిచి ప్రజాసేవలో ప్రాణదాతగా వెలుగొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమకారుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడమే కాకుండా చెరగని ముద్రలు వేసుకో గలిగినారని తెలిపారు.సాధారణ పౌరునిగా జన్మించి అసాధారణమైన శక్తిగా ఎదిగి సాధారణ పౌరులుగానే మరణించిన ఏకైక ఉద్యమ గొంతుక పెద్ది సుదర్శన్ రెడ్డి మాత్రమే అంటూ కితాభిచ్చారు.లక్షల కులది ప్రజలను ఒక్కసారిగా కదిలించగలిగిన గొప్ప మానవతావాది మీ పుట్టుక ఒక సాధారణమే కావచ్చు గాని నీ చావు ఒక చరిత్రను సృష్టించిన అన్నది మాత్రం జగమెరిగిన సత్యం అన్నారు.జన్మిస్తే పెద్దిలా జన్మించాలని జీవిస్తే పెద్దల జీవించాలని,ఎదిగితే పెద్దిలా ఎదగాలని,మరణిస్తే పెద్దిలాంటి ప్రజాదరణ పొందాలని ప్రతి ఉద్యమకారుడు కోరుకున్నట్లు తెలిపారు.పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితంపై ఉద్యమ చరిత్ర రాజకీయ ప్రజాసేవ జీవన విధానంలో బలుపులు తిరిగిన విధానాలపై పుస్తకాలు రచించబడాలని మనస్ఫూర్తిగా తెలియజేశారు.



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# విశ్వవిద్యాలయ విధాన నిర్ణయాల్లో అకాడమిక్ సెనెట్, పాలక మండలి కీలకం

**సుధాకర్ మామిడాల**

**కాకతీయ విశ్వవిద్యాలయం సెల్ట్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ - పరిపాలనా వ్యవస్థపై సమగ్ర అవగాహన**

**కేయూ క్యాంపస్, 31జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

విశ్వవిద్యాలయ పరిపాలనలో అకాడమిక్ సెనెట్ మరియు పాలక మండలి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) అత్యున్నత విధాన నిర్ణయాత్మక సంస్థలుగా కీలక పాత్ర పోషిస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ సుధాకర్ మామిడాల అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ తదితర పదోన్నతి పరీక్షలకు హాజరయ్యే ఉద్యోగుల కోసం సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. మేఘనా రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమం మూడో రోజు ఆయన "అకాడమిక్ సెనెట్ - పాలక మండలి: విధులు, అధికారాలు, బాధ్యతలు" అంశంపై శిక్షణ అందించినట్లు డాక్టర్ మేఘనా రావు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆదేశాల మేరకు జూలై 29 నుంచి ఆగస్టు 7 వరకు ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు





విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగంలో ఈ శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. శిక్షణలో భాగంగా పాలక మండలి నిర్మాణం, అకాడమిక్ సెనెట్, స్టాండింగ్ కమిటీ విధులు, అధికారాలు, బాధ్యతలు, విధాన నిర్ణయాల ప్రక్రియ, సమావేశాల నిర్వహణ విధానం, విశ్వవిద్యాలయ పరిపాలనలో వాటి ప్రాధాన్యాన్ని సుధాకర్ మామిడాల సవివరంగా వివరించారు. పాలక మండలిలో విద్యా రంగంతో పాటు వివిధ వృత్తి, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా విశ్వవిద్యాలయ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చిన ఆయన, ఈ అంశాలపై సమగ్ర అవగాహన పదోన్నతి పరీక్షలతో పాటు ఉద్యోగ నిర్వహణలోనూ ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. మేఘనా రావు మాట్లాడుతూ, ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విశ్వవిద్యాలయ పరిపాలనా వ్యవస్థపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఆగస్టు 7 వరకు శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందని, శనివారం జనరల్ ఇంగ్లీష్ అంశంపై ప్రత్యేక శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ యోధుడు పెద్ది సుదర్శన్ రెడ్డికి అశ్రునివాళులు

**నర్సంపేటలో ఘనంగా అంతిమయాత్ర**

**తెలంగాణ ఉద్యమ సేవలను స్మరించిన నాయకులు, కార్యకర్తలు**

**నర్సంపేట, 31 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విశిష్ట సేవలందించిన సీనియర్ టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ యోధుడు కామ్రేడ్ పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్ర నల్లబెల్లి మండలంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు పాల్గొని ఆయనకు అశ్రునివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. వరంగల్ జిల్లా జేఏసీ, కాకతీయ విశ్వవిద్యాలయ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల్లో ఆయన చొరవ, నాయకత్వం ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, కేయూ జేఏసీ నేతలు డాక్టర్ సాదు రాజేష్, కేయూ పాలక మండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజు, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ ఫిరోజ్ పాషా, డాక్టర్ దేవోజీ నాయక్తో పాటు పలువురు నాయకులు, ఉద్యమకారులు, మిత్రులు, అభిమానులు పాల్గొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉద్యమానికి, ప్రజా జీవితానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నాయకులు ఆయనకు చివరి వీడ్కోలు పలికారు. ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచర నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. "పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలు చిరంజీవిగా నిలవాలి... అమర్ రహే కామ్రేడ్ పెద్ది సుదర్శన్ రెడ్డి... జై తెలంగాణ!" అంటూ నాయకులు నివాళులర్పించారు.



## పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులకు సీపీ శ్వేత ఐపీఎస్ ఘన సన్మానం



**వరంగల్, 31 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ శ్వేత ఐపీఎస్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు అలీం హుస్సేన్, సీతారాములు, ఏఆర్ ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింగంలకు శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ, పోలీసు అధికారులు తమ విధుల్లో విజయవంతంగా రాణించడానికి వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం అనేది త్యాగాలు, క్రమశిక్షణ, అంకితభావానికి ప్రతీక అని, ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన ఈ అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గతంలో పోలీసు అధికారులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని, వారి కృషి ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొని అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. పదవీ విరమణ అనంతరం అధికారులు కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపడంతో పాటు తమకు ఇష్టమైన ఏదైనా వ్యాపకాన్ని ఎంచుకుని సంతోషకరమైన జీవితం గడపాలని సూచించారు. ముఖ్యంగా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ సతీష్, ఆర్ఎస్ఐ శ్రవణ్, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ యోధుడు కామ్రేడ్ పెద్ది సుదర్శన్ రెడ్డికి అశ్రునివాళి

**నర్సంపేట, 31 జూలై 2026(జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుడు, సీనియర్ టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్ర శుక్రవారం నర్సంపేట మండలం నల్లపల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు రాజకీయ, సామాజిక నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చేసిన విశేష కృషిని స్మరించుకుంటూ నాయకులు ఆయన భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. ఆయన అకాల మరణం తెలంగాణకు, ఆయనతో కలిసి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉన్నత విద్యామండలి చైర్మన్, మాజీ ప్రొఫెసర్ పాపిరెడ్డి, ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, డాక్టర్ రాజేష్, డాక్టర్ ఫెరోజ్, డాక్టర్ దావాజీ నాయక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు అంతిమయాత్రలో పాల్గొని కామ్రేడ్ పెద్ది సుదర్శన్ రెడ్డికి తుది వీడ్కోలు పలికారు. అనంతరం నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన సేవలు సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయని పేర్కొన్నారు.

## వరంగల్ న్యాయ మౌలిక వసతుల అభివృద్ధిపై లోక్‌సభలో డాక్టర్ కడియం కావ్య ప్రశ్న

**ఈ-కోర్టుల విస్తరణ, కోర్టు భవనాల నిర్మాణం, డిజిటల్ న్యాయ సేవలపై కేంద్రం వివరణ - తెలంగాణకు రూ.11.16 కోట్ల నిధుల విడుదల**

**న్యూఢిల్లీ, 31జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



వరంగల్ జిల్లాలో న్యాయ మౌలిక వసతుల అభివృద్ధి, ఈ-కోర్టుల విస్తరణ, కోర్టు భవనాల నిర్మాణం, డిజిటల్ న్యాయ సేవల పురోగతిపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, పూర్తయిన ప్రాజెక్టులు, అమలులో ఉన్న పనులు, ఈ-కోర్టుల అభివృద్ధి చర్యలపై పూర్తి వివరాలను కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జిల్లా, సబ్-ఆర్డినేట్ కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్రాలపై ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం 1993-94 నుంచి ప్రత్యేక కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రానికి రూ. 11.16 కోట్ల నిధులు విడుదల చేసి వినియోగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2024-25లో రూ. 1.96 కోట్లు, 2025-26లో రూ. 9.20 కోట్లు విడుదల చేయగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 15.79 కోట్ల మదర్ శాంక్షన్ మంజూరు చేసినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయ సేవలు అందుబాటులోకి రావాలంటే ఆధునిక సాంకేతికతతో పాటు మెరుగైన మౌలిక వసతులు అవసరమని అన్నారు. ఈ-కోర్టుల ఫేజ్-3 కింద జిల్లాకు నిధులు మంజూరు చేసి డిజిటల్ న్యాయ సేవలను విస్తరించడం, ఈ-సేవా కేంద్రాల ఏర్పాటు, వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని తెలిపారు. అదేవిధంగా, వరంగల్ జిల్లాలో కోర్టుల ఆధునికీకరణ, సాంకేతిక సదుపాయాల విస్తరణతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త న్యాయ మౌలిక వసతుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## రెమిడియేషన్‌తో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి: ఎంఈవో ఏ. శ్రీనివాస్



**హసన్‌పర్తి, 31 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు రెమిడియేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని హసన్‌పర్తి మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల శిక్షణలో భాగంగా నిర్వహించిన రెండో విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో అమలైన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, ఈ ఏడాది ప్రవేశపెట్టిన మార్పులను ఉపాధ్యాయులు పూర్తిగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. వర్క్‌షీట్లు, సిలబస్ మాడ్యూల్స్, పాఠ్యపుస్తకాల సమన్వయంతో బోధన చేపట్టడంతో పాటు ప్రతి ఐదు రోజుల బోధన అనంతరం విద్యార్థులతో ప్రాక్టీస్ షీట్లు చేయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించాలని, వ్యాయామ విద్య ద్వారా ఆరోగ్య అలవాట్లపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి తరగతిలో కనీసం 80 శాతం మంది విద్యార్థులు నిర్దేశించిన అభ్యసన సామర్థ్యాలను సాధించేలా బోధన ఉండాలని పేర్కొన్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ప్రతి విద్యార్థి తరగతి, సబ్జెక్టు వారీగా నిర్దేశించిన అభ్యసన లక్ష్యాలను చేరుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. తెలుగు సబ్జెక్టులో 1, 2 తరగతుల విద్యార్థులు చదవడం, ధారాళంగా చదవడం, వాక్యాలు చదవడం, రాయడం వంటి నైపుణ్యాలు, 3 నుంచి 5వ తరగతి విద్యార్థులు చదివిన విషయాన్ని అర్థం చేసుకోవడం, ధారాళంగా చదవడం, రాయడం వంటి సామర్థ్యాలు పెంపొందించుకోవాలని చెప్పారు. అలాగే ఆంగ్లంలో 1, 2 తరగతుల విద్యార్థులకు రీడింగ్, ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీ, సెంటెన్స్ రీడింగ్, రైటింగ్ నైపుణ్యాలు, 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ కంప్రహెన్షన్, ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీ, సెంటెన్స్ రీడింగ్, రైటింగ్ సామర్థ్యాలు పెంపొందేలా బోధన ఉండాలని తెలిపారు. గణితంలో 1, 2 తరగతుల విద్యార్థులు సంఖ్యలను గుర్తించడం, చదవడం, రాయడం, పోల్చడం, కూడికలు, తీసివేతలు చేయడం నేర్చుకోవాలని, 3 నుంచి 5వ తరగతి విద్యార్థులు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు చేయగల సామర్థ్యాన్ని సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విషయ నిపుణులు శ్రీధర్, కవిత, రేవతి, మల్లేశం, సీఆర్పీ రాజ్‌కుమార్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డా. బి. రాజారెడ్డి బాధ్యతల స్వీకరణ

**ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం**
**అధికారులకు డీఎంహెచ్ఓ ఆదేశాలు**

**వరంగల్, 31 జూలై 2026(జై భీమ్ న్యూస్)**




వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డీఎంహెచ్ఓ) అధికారిగా డా. బి. రాజారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేసి, జిల్లాలో వైద్య ఆరోగ్య సేవల పురోగతిపై సంక్షిప్తంగా చర్చించారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు, శాఖాధిపతులు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించడమే శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగి సమన్వయంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించిన ఆయన, నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు డా. బి. రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డా. రాజమౌళి, డా. సాజిదా, డా. ఇక్తిదార్ అహ్మద్, డా. అరుణ్ జోషి, డా. అఖిల్, డీఎంఓ రజనీ, సూపరింటెండెంట్ అనిల్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డీపీఎంఓ అనుపమ, డీపీఓ అర్చన, ఫార్మసిస్ట్ సుదర్శన్ గౌడ్, హెచ్ఈఓ సదానందంతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కిట్స్ వరంగల్‌లో ముగ్గురు ఉద్యోగుల పదవీ విరమణకు ఘన సత్కారం

**ప్రొఫెసర్ డా. వి. రామయ్య, డా. జి. మంజులతా దేవి, డ్రైవర్ వి. ప్రసాద్ సేవలను కొనియాడిన యాజమాన్యం**




**వరంగల్, 31 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్‌లో ప్రొఫెసర్ డా. వి. రామయ్య, ఎమ్ అండ్ హెచ్ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జి. మంజులతా దేవి, డ్రైవర్ శ్రీ వి. ప్రసాద్‌ల పదవీ విరమణ మహోత్సవాన్ని కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, డా. వి. రామయ్య 32 సంవత్సరాల పాటు ఈఈఈ విభాగాధిపతిగా, డీన్ స్టూడెంట్ అఫైర్స్‌గా, ఐఐఐసీ ప్రొఫెసర్ ఇన్‌చార్జ్‌గా తదితర కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కళాశాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని ప్రశంసించారు. బాధ్యత ఏదైనా నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో నిర్వర్తించడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. డా. జి. మంజులతా దేవి 14 సంవత్సరాల పాటు లిటరరీ క్లబ్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్‌గా, వివిధ విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. అలాగే, వి. ప్రసాద్ 18 సంవత్సరాల పాటు కళాశాలకు డ్రైవర్‌గా బాధ్యతాయుతంగా సేవలందించి అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి, మాజీ హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి సంయుక్తంగా పదవీ విరమణ పొందిన ముగ్గురిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సంస్థ అభివృద్ధికి వారు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ, పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, ఆనందాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిట్ వరంగల్ ప్రొఫెసర్ వి.టి. సోమశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సుమలత, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎ. శ్రీహరిరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డా. ఎం. నర్సింహరావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ ఎస్. నరసింహారెడ్డి, ఎమ్ అండ్ హెచ్ విభాగాధిపతి డా. కె. శివశంకర్, స్టాఫ్ క్లబ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పి. నిరంజన్, కార్యదర్శి డా. ఎ. హరికుమార్, కోశాధికారి కెప్టెన్ ఎం. రణధీర్ కుమార్, కిట్‌స్టా అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బ, డా. వి. రామయ్య కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పదవీ విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.




## సోషల్ మీడియా ద్వారా మహిళలను వలలో వేసి లైంగిక దాడులు.. సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

**సుబేదారి, 31 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**




సోషల్ మీడియా ద్వారా మహిళలతో పరిచయాలు పెంచుకుని, వారిని నమ్మించి లైంగిక దాడులు, బెదిరింపులు, డబ్బుల కోసం వేధింపులకు పాల్పడిన సబ్ ఇన్‌స్పెక్టర్ కదిరే శ్రీకాంత్‌ను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలానికి చెందిన కదిరే శ్రీకాంత్ (38) 2014 బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. సోషల్ మీడియా వేదికగా మహిళలతో పరిచయాలు పెంచుకుని, వారిని నమ్మించి మానసిక, శారీరక వేధింపులకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. 2025లో ఓ మహిళతో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పరచుకున్న నిందితుడు, తాను పోలీసు అధికారినని నమ్మబలికి ఆమెతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్నాడు. అనంతరం బాధితురాలి వ్యక్తిగత పరిస్థితులను ఆసరాగా చేసుకుని ఆమెపై పలుమార్లు బలవంతపు లైంగిక దాడులకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. అలాగే బాధితురాలిని బెదిరిస్తూ నగ్న చిత్రాలు తన వద్ద ఉన్నాయని చెప్పి, వీడియో కాల్స్ ద్వారా అసభ్యంగా వేధించడం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి చర్యలకు కూడా పాల్పడినట్లు వెల్లడించారు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో అరెస్టు భయంతో నిందితుడు విధులకు హాజరు కాకుండా గోవా, హైదరాబాద్, నిజామాబాద్ తదితర ప్రాంతాల్లో తలదాచుకుని తిరిగాడని, తన మొబైల్ సిమ్ కార్డులను ధ్వంసం చేసి కేవలం వై-ఫై ద్వారా మాత్రమే కమ్యూనికేషన్ కొనసాగించినట్లు పోలీసులు తెలిపారు. సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో నిందితుడి ఆచూకీని గుర్తించిన పోలీసులు నిజామాబాద్‌లో అదుపులోకి తీసుకుని సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కోర్టులో హాజరుపరచగా హనుమకొండ జిల్లా మూడో అదనపు న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. ఇదివరకు కూడా హైదరాబాద్‌కు చెందిన మరో యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి లైంగికంగా దోపిడీ చేసిన కేసులో జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

## నిబద్ధతతో సేవలందించిన పంచాయతీరాజ్ ఈఈ సైదుల్ రెడ్డికి ఘన వీడ్కోలు



**హన్మకొండ, 31 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ (ఈఈ) సైదుల్ రెడ్డి శుక్రవారం ప్రభుత్వ సేవల నుంచి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆత్మీయంగా నిర్వహించిన వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొని ఆయనకు ఘన సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, సైదుల్ రెడ్డి మరియు ఆయన సతీమణి అనసూర్య దంపతులకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో సైదుల్ రెడ్డి నిబద్ధత, నిజాయితీ, బాధ్యతాయుతమైన పనితీరుతో శాఖ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చూపిన అంకితభావం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సహచరులు సైదుల్ రెడ్డిని ఘనంగా సన్మానించి, ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. భావి జీవితం ఆయురారోగ్యాలు, ఆనందాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

# జీపీడీపీ ప్రణాళికలు పటిష్టంగా రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ, 31 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ, బీపీడీపీ, డీపీడీపీ) 2026--27 ఆర్థిక సంవత్సరానికి సమగ్రంగా, పటిష్టంగా రూపొందించి నిర్ణీత గడువులోగా సమర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో ప్రణాళికల రూపకల్పనపై సమగ్రంగా చర్చించారు. గ్రామీణాభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల అవసరాలను ప్రతిబింబించేలా అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. సర్వ శిక్షా అభియాన్, వ్యవసాయ, సంక్షేమ, వైద్యారోగ్య, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, మత్స్య, అటవీ, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, విద్య, రెవెన్యూ తదితర శాఖలు తమ 2026--27 కార్యాచరణ ప్రణాళికలు, అమలులో ఉన్న పథకాలు, ప్రతిపాదిత పనులు, అందుబాటులో ఉన్న వనరులు, లబ్ధిదారుల వివరాలు, నిధుల వినియోగ సమాచారాన్ని సమగ్రంగా సిద్ధం చేసి జీపీడీపీ ప్రణాళికల్లో పొందుపరచాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు గ్రామసభలు, మండల స్థాయి సమావేశాల్లో తప్పనిసరిగా పాల్గొని స్థానిక ప్రజల అవసరాలు, ప్రాధాన్యతలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం పెంపొందించి గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడే కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు







**మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య**

**హన్మకొండ, 31 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఆరోగ్య కేంద్రాలు, గ్రామాలు, పట్టణాల్లో ఆరోగ్య సిబ్బంది ద్వారా తల్లిపాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. జన్మించిన శిశువుకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు లేదా ఇతర ఆహారం ఇవ్వకూడదని డీఎంహెచ్‌వో సూచించారు. ప్రసవం అనంతరం వచ్చే మొదటి పాలను ముర్రుపాలు (కొలస్ట్రం) అని పిలుస్తారని, ఈ పాలలో ప్రోటీన్లు, విటమిన్-ఎ, విటమిన్-బి, ఐరన్‌తో పాటు రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ముర్రుపాలు శిశువుకు అమృతంతో సమానమని, జీర్ణశక్తిని పెంపొందించడంతో పాటు కామెర్లు, విరేచనాలు వంటి వ్యాధుల నుంచి రక్షిస్తాయని పేర్కొన్నారు. తల్లిపాలు శిశువుకు అత్యంత సహజమైన, సురక్షితమైన, పుష్టికరమైన ఆహారమని, తల్లిపాలు తాగే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాధుల నుంచి రక్షణ కల్పించడమే కాకుండా దవడల అభివృద్ధికి కూడా తల్లిపాలు దోహదపడతాయని వివరించారు. పాలిచ్చే తల్లులకు కూడా తల్లిపాలు ఇవ్వడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని, రక్తస్రావం తగ్గడంతో పాటు తల్లీబిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని డాక్టర్



అప్పయ్య తెలిపారు. బిడ్డకు పగలు, రాత్రి కలిపి కనీసం 8 నుంచి 10 సార్లు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు 7 నుంచి 8 నెలల వయస్సులో రోజుకు మూడు సార్లు, 9 నుంచి 11 నెలల వయస్సులో రోజుకు నాలుగు సార్లు పై ఆహారం అందించాలని చెప్పారు. అలాగే బిడ్డకు పాలిచ్చే సమయంలో తల, శరీరం ఒకే వరుసలో ఉండేలా ఒడిలో పట్టుకోవాలని, బిడ్డ నోరు బాగా తెరిచిన తర్వాత చనుమొనను పూర్తిగా నోటిలోకి అందించి రెండు స్తనాల నుంచి పాలు తాగించేలా చూడాలని తల్లులకు డీఎంహెచ్‌వో సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి శిశువుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

# కన్నీటి నివాళి..




**ఒక నాయకుడు వెళ్లిపోయాడు, కానీ ఒక యుగం మిగిలిపోయింది**

**పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం ఉమ్మడి వరంగల్‌కే కాదు... యావత్ తెలంగాణకు తీరని లోటు**

జీవితంలో మనిషి సంపాదించేది సంపద కాదు... మనుషుల మనసులు. మరణించిన తర్వాత వెంట తీసుకెళ్లేది ఆస్తులు కాదు... తాను నడిచిన మార్గంలో మిగిల్చిన అడుగుజాడలు, ప్రజల హృదయాల్లో సంపాదించిన ప్రేమ. ఆ ప్రేమే ఒక నాయకుడిని చిరంజీవిగా నిలబెడుతుంది. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి అంతిమయాత్రను చూసిన ప్రతి ఒక్కరి హృదయంలో ఇదే భావన కలిగింది. పార్టీలకు అతీతంగా... కులాలకు అతీతంగా... వర్గాలకు అతీతంగా వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూసినప్పుడు, ఆయన సంపాదించినది పదవులు కాదని, ప్రజల ప్రేమ అని అర్థమైంది. ఆ జనసందోహాన్ని చూసిన తర్వాత మాటలు రావడం లేదు. కలం కూడా ముందుకు సాగడం లేదు. నిజంగా చెప్పాలంటే ఉమ్మడి వరంగల్ మాత్రమే కాదు... యావత్ తెలంగాణ ఒక మంచి నాయకుడిని కోల్పోయింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ముందువరుసలో నిలబడి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకుల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి గారు ఒకరు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన వంతు పోరాటాన్ని నిబద్ధతతో కొనసాగించారు. తనకంటూ ఒక ప్రత్యేక చరిత్రను లిఖించుకున్నారు. కాలం ఆయనను ఎందుకు ఇంత త్వరగా పిలిచింది? విధి ఎందుకు ఇలాంటి మనిషిని మన నుంచి దూరం చేసింది? ఈ ప్రశ్నలకు సమాధానం దొరకదు. అది ఒక వెయ్యి డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతుంది. నాకు ఆయనతో కొంత ఆత్మీయ అనుబంధం ఉంది. కొన్ని సందర్భాల్లో ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం వచ్చింది. అయితే ప్రజలు ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తుంది. ఎందుకంటే నేను ప్రత్యక్షంగా చూసిన ఆయన వ్యక్తిత్వం మాటల్లో చెప్పలేనిది. ఒక రోజు ఉదయం ఆరు గంటలకే ఆయన ఇంటికి వెళ్లి కలిసిన సందర్భం ఇప్పటికీ నా కళ్లముందు మెదులుతోంది. రాజకీయ నాయకుడి ఇంటి వద్ద ఉండే హడావిడి, హంగామా ఏమీ కనిపించలేదు. సాధారణ మనిషిలా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వచ్చిన ప్రతి ఒక్కరినీ ఓపికగా విని, చిరునవ్వుతో మాట్లాడిన తీరు నాకు ఇప్పటికీ గుర్తుంది. అప్పుడే నా మనసులో ఒక ప్రశ్న మెదిలింది... "రాజకీయాల్లో ఇంత మంచి మనుషులు కూడా ఉంటారా?" ఆయన పదవి కోసం రాజకీయాలు చేయలేదు. ప్రజల కోసం రాజకీయాలు చేశారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించారు. అందుకే ఆయన మరణవార్త విన్న ప్రతి ఒక్కరి కళ్లలో నీళ్లు కనిపించాయి. ఒక నాయకుడి మరణానికి ఇంతటి ప్రజాస్పందన రావడం ఆయన జీవితానికి లభించిన గొప్ప గౌరవం. నర్సంపేట వీధుల్లో నిన్న కనిపించిన దృశ్యాలు చరిత్రలో నిలిచిపోతాయి. ఏ పార్టీ జెండా కనిపించలేదు... కనిపించింది ఒక్కటే... ప్రజల ప్రేమ. ఏ రాజకీయ నినాదాలు వినిపించలేదు... వినిపించింది ఒక్కటే... బాధ. అదే ఆయన జీవిత విజయానికి నిదర్శనం. నాయకులు వస్తారు... వెళ్తారు. కానీ కొందరు మాత్రమే ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతారు. అలాంటి అరుదైన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఆయన లేని లోటు నర్సంపేటకు మాత్రమే కాదు... ఉమ్మడి వరంగల్‌కు, తెలంగాణ రాజకీయాలకు, తెలంగాణ ఉద్యమ చరిత్రకు తీరని లోటు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా... ఆయన సేవలు, ఆయన పోరాటం, ఆయన ఆలోచనలు, ఆయన చూపిన మానవీయ విలువలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. పెద్ది సుదర్శన్ రెడ్డి గారూ... మీరు వెళ్లిపోయారు. కానీ మీరు సంపాదించిన ప్రేమ, ప్రజల హృదయాల్లో మీ స్థానం ఎప్పటికీ చెరగదు. మీలాంటి నాయకులు మరణించరు... ప్రజల జ్ఞాపకాలలో శాశ్వతంగా జీవిస్తారు. - ఉద్యమాభివందనాలతో... శ్రీకాంత్ హన్మకొండ, 9849309291, సీనియర్ జర్నలిస్ట్.

## ఎస్ఆర్ యూనివర్సిటీలో మైనర్ విద్యార్థి అదృశ్యం.. గాలింపు చేపట్టిన పోలీసులు

**హసన్‌పర్తి, 31 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**



హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్ యూనివర్సిటీలో చదువుతున్న బీహార్‌కు చెందిన 16 ఏళ్ల మైనర్ విద్యార్థి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. విద్యార్థి కనిపించకుండా పోవడంతో హసన్‌పర్తి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రంలోని సమస్తిపూర్ జిల్లా బిక్రంపూర్ బండే గ్రామానికి చెందిన మహ్మద్ ఎక్రమ్ హుస్సేన్ ఇటీవల ఎస్ఆర్ యూనివర్సిటీలో అడ్మిషన్ పొంది ఈ నెల 28న హాస్టల్‌లోని గది నంబర్--241లో చేరాడు. అయితే జూలై 29 నుంచి కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో వారు యూనివర్సిటీ వార్డెన్‌ను సంప్రదించారు. విచారణలో విద్యార్థి హాస్టల్ గదిలో లేడని గుర్తించారు. దీంతో విద్యార్థి బావ సాద్ అహ్మద్ హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన విద్యార్థి వయస్సు 16 సంవత్సరాలు. అతడు సుమారు 5 అడుగుల 8 అంగుళాల ఎత్తు, తెల్లని ఛాయ, సన్నని శరీరాకృతితో ఉంటాడని పోలీసులు తెలిపారు. విద్యార్థి ఆచూకీ తెలిసిన వారు వెంటనే హసన్‌పర్తి పోలీసులను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఇన్‌స్పెక్టర్ 8712685124, ఎస్‌హెచ్‌ఓ 8712685015, ఎస్ఐలు 8712685097, 8712685098 నంబర్లను విడుదల చేశారు. ప్రస్తుతం విద్యార్థి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది.

## నారాయణలో... ఘనంగా ఇన్వాలేషన్

**విద్యార్థుల భవిష్యత్తు విమానంలో అధ్యాపకుల పాత్ర కీలకం.**
**ఆకర్షణగా నిలిచిన మార్చ్ ఫాస్ట్ విన్యాసం-ఏసిపి నరసింహారావు**
**విద్యా పరిజ్ఞానంతోనే ఉన్నత లక్ష్యాలు సాధ్యం**
**విద్యార్థులు క్రమం తప్పకుండా క్రమశిక్షణను అలవర్చుకోవాలి**
**విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి-డీజీఎం రిజ్వాన ఇమ్రాన్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్:-**

కార్పొరేట్ విద్య వ్యవస్థ నారాయణలో ఘనంగా ఇన్వాలేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా పి నరసింహారావు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్( ఎసిపి), అదేవిధంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానా ఇమ్రాన్, నగరంలో నక్కలగుట్ట సమీపంలో ఉన్న నారాయణ స్కూలుకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ రాజశేఖర్ ప్రకటనలు తెలిపారు, ఈ సందర్భంగా ఏసీపీ,పి నరసింహారావు మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, విద్యార్థులకు సూచించారు, నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని నిజం చేయాలన్నారు, ప్రతి విద్యార్థి విద్యలొ ఉన్నత స్థాయిలో ఎదిగి.. తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలన్నారు ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పరచుకొని విద్యాభ్యాసించాలన్నారు. విద్యాభ్యాసం, క్రమశిక్షణ సమపాలుగా అలవర్చుకొని పాటించడంలో విద్యార్థులు ఎక్కడ వెనకాడకూడదని సూచించారు.సమాజం వేగవంతంగా ముందుకు నడుస్తుందని మంచి అలవాట్లలతో సమాజంలో ఎదగాలని సూచించారు.ఏ విద్యాసంస్థలోనైనా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం అధ్యాపకులకే దక్కుతుందని అలాంటి సదవకాశాలను ఉపయోగించుకోవడంలో విద్యాసంస్థలతో ఏకీభవిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని అధ్యాపకులను ఉద్దేశించి తెలిపారు.విద్యార్థులు ఎదిగే క్రమంలో సమాజం పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని విద్యార్థులు ఎదుగుదలలో పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సాహంతో కూడిన సహకారం అందించాలని సూచించారు ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన కార్యనిర్వాహక సభ్యులను పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు .ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వాన ఇమ్రాన్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజానికి ఆదర్శప్రాయంగా ఎదగాలని హితావు పలికారు.పాఠశాల అవలంబిస్తున్న క్రమశిక్షణను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని పేర్కొన్నారు.నారాయణ విద్యాసంస్థలు శక్తివంచన లేకుండా విద్యార్థుల ఎదుగుదలకు దోహదపడుతుందని దానికి పూర్తి నిదర్శనంగా విద్యాసంస్థ నిర్వహిస్తున్న అన్ని రకాల కార్యక్రమాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. లేకుండా రాజ్యాంగం పట్ల ఓటు హక్కు వినియోగం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కల్పించుకోవాలన్నారు అనంతరం క్యాబినెట్ ఎన్నికల విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బ్యాడ్జిలు ధరింపజేసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, కోఆర్డినేటర్స్, సాయి కృష్ణ,శ్యామల,శిరీష, లక్పతి,ఏవో ఆదిల్, అకాడమిక్ డీన్ వంశీ రమణ చారి,వైస్ ప్రిన్సిపాల్, అనూష,కరుణశ్రీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన ఉద్యమనాయకుడు పెద్ది

**పెద్ది మృతికి కెటిఆర్ తీవ్ర సంతాపం**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఉద్యమ సహచరుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి, విషాదానికి గురిచేసిందని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు వస్తారనే ఆశతో ఎదురుచూశాం.. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కేటీఆర్ అన్నారు. ఉద్యమ ఆశయాలను జీవితాంతం నమ్మి, ప్రజల పక్షాన నిలబడి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం భారత రాష్ట్ర సమితి పార్టీకి మాత్రమే కాదు, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఆయన చూపిన నిబద్ధత, సేవా తపన, ఉద్యమ స్ఫూర్తి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కేటీఆర్ ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# మౌళిక వసతుల కల్పనలో బిగ్ బూస్ట్

**అమరావతి,జులై 31(జై భీమ్ న్యూస్):**

రేపే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించబోతున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు ప్రధాని నరేంద్ర మోదీ. మౌళిక వసతుల కల్పనలో ఈ విమానాశ్రయం బిగ్ బూస్ట్ ఇస్తుందన్నారు. ప్రధాని సోషల్ మీడియా పోస్టుకు స్పందించిన సీఎం చంద్రబాబు రీ-పోస్ట్ చేసారు. ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామన్న ముఖ్యమంత్రి. భోగాపురం ఎయిర్ పోర్టుతో అభివృద్ధిలో ఉత్తరాంధ్ర టేకాఫ్ తీసుకుంటుందని పోస్ట్ చేసారు.

# భారీ వర్షాలతో ముందస్తు జాగ్రత్తలు

**గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం**
**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడి**

**కోనసీమ,జూలై31(జై భీమ్ న్యూస్):**

గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాత్రికి ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. సుమారు 10 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే, రేపు సాయంత్రానికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. సుమారు 13 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల ఉండొచ్చని అంచనా వేశారు. జిల్లాలోని 19 మండలాలపై వరద ప్రభావం ఉందని కలెక్టర్ వెల్లడించారు. సెంట్రల్ డెల్టా పరిధిలోని 16 - 17 మండలాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 32 లంక గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నాయని, వరద ప్రభావం నేపథ్యంలో జిల్లా అధికారుల సెలవులను మూడు, నాలుగు రోజుల పాటు రద్దు చేసినట్లు తెలిపారు. నీటిమట్టం అంతకంతకూ పెరుగుతున్నందున గోదావరిలోకి ఎవరూ దిగవద్దని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పడవ ప్రయాణాలపై తాత్కాలిక ఆంక్షలు విధించామని, ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

## ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సిఎం దృష్టి

**టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత**
**డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ**
**స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు**
**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్):**

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో పోలవరం ప్రాజెక్ట్ విధ్వంసం

**కాకినాడ,జూలై31(జై భీమ్ న్యూస్):**

జగన్ పాలనలో పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యమైందని, దానిని పూర్తి చేసే క్రమంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా సాగుతోందని ఏపీ జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలవరం ఎడమ కాల్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జగన్‌కున్న క్రెడిట్ చోరీ జబ్బును అందరికీ అంటించాలని చూస్తున్నాడని ఆరోపించారు. పోలవరం నుంచి 3 వేల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధవళేశ్వరంకు ఎగువన నీటి నిల్వ కోసం, ఒక్క ప్రాజెక్టు కూడా లేకపోవడం చూసి సర్ ఆర్థర్ కాటన్ మనవరాలు ఆవేదన చెందారని చెప్పారు. నాడు చంద్రబాబు ప్రతి సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశారని వివరించారు. 2019లో ప్రభుత్వం మారకుండా ఉండి ఉంటే, 2024 నాటికి పోలవరం పూర్తయి అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు గోదావరి జలాలు వెళ్లి ఉండేవని అన్నారు. క్క ఛాన్స్ అంటూ గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చి పోలవరాన్ని ధ్వంసం చేసి, దయాఫ్రం వాల్‌ను విధ్వంసం చేశారని మండిపడ్డారు. నాడు ఇరిగేషన్ మంత్రులు, సీఎం, పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేమంటూ అసెంబ్లీలోనే చెప్పి, ఆ ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు మొదటి పర్యటన పోలవరంకు వచ్చి 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తయ్యేలా లక్ష్యంగా పెట్టారని వివరించారు. గత ప్రభుత్వంలో విధ్వంసం అయిన దయా ఫ్రం వాల్‌ను పూర్తి చేసి.. ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులను వేగవంతం చేశామని అన్నారు. పోలవరం పూర్తయ్యేలోగా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకెళ్లేలా నాడు చంద్రబాబు పురుషోత్తమపట్నం లిఫ్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంత సాగు, తాగునీటి అవసరాలతో పాటు పారిశ్రామిక అవసరాలకు నీరందిస్తున్నామని వివరించారు. 5 ఏళ్ళ గొడ్డలి పార్టీ పాలనలో పోలవరం ఎడమ కాలువ పనుల్లో తట్ట మట్టిగానీ, రూపాయి పని గానీ చేయలేదని వైసీపీని విమర్శించారు.

# విద్యార్థుల భవిష్యత్తు విమానంలో అధ్యాపకుల పాత్ర కీలకం





**ఆకర్షణగా నిలిచిన మార్చ్ ఫాస్ట్ విన్యాసం-ఏసిపి నరసింహారావు**
**విద్యా పరిజ్ఞానంతోనే ఉన్నత లక్ష్యాలు సాధ్యం**
**విద్యార్థులు క్రమం తప్పకుండా క్రమశిక్షణను అలవర్చుకోవాలి**
**విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెరుకోవాలి-డీజీఎం రిజ్వాన ఇమ్రాన్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్:-**

కార్పొరేట్ విద్య వ్యవస్థ నారాయణలో ఘనంగా ఇన్స్టాలేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా పి నరసింహారావు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్( ఎసిపి), అదేవిధంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానా ఇమ్రాన్, నగరంలో నక్కలగుట్ట సమీపంలో ఉన్న నారాయణ స్కూలుకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ రాజశేఖర్ ప్రకటనలు తెలిపారు, ఈ సందర్భంగా ఏసీపీ,పి నరసింహారావు మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, విద్యార్థులకు సూచించారు, నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని నిజం చేయాలన్నారు, ప్రతి విద్యార్థి విద్యలో ఉన్నత స్థాయిలో ఎదిగి.. తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలన్నారు ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పరచుకొని విద్యాభ్యాసించాలన్నారు. విద్యాభ్యాసం, క్రమశిక్షణ సమపాలుగా అలవర్చుకొని పాటించడంలో విద్యార్థులు ఎక్కడ వెనకాడకూడదని సూచించారు. సమాజం వేగవంతంగా ముందుకు నడుస్తుందని మంచి అలవాట్లలతో సమాజంలో ఎదగాలని సూచించారు. ఏ విద్యాసంస్థలోనైనా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం అధ్యాపకులకే దక్కుతుందని అలాంటి సదవకాశాలను ఉపయోగించుకోవడంలో విద్యాసంస్థలతో ఏకీభవిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని అధ్యాపకులను ఉద్దేశించి తెలిపారు. విద్యార్థులు ఎదిగే క్రమంలో సమాజం పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని విద్యార్థులు ఎదుగుదలలో పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సాహంతో కూడిన సహకారం అందించాలని సూచించారు ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన కార్యనిర్వాహక సభ్యులను పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు .ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వాన ఇమ్రాన్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజానికి ఆదర్శప్రాయంగా ఎదగాలని హితావు పలికారు. పాఠశాల అవలంబిస్తున్న క్రమశిక్షణను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని పేర్కొన్నారు. నారాయణ విద్యాసంస్థలు శక్తివంచన లేకుండా విద్యార్థుల ఎదుగుదలకు దోహదపడుతుందని దానికి పూర్తి నిదర్శనంగా విద్యాసంస్థ నిర్వహిస్తున్న అన్ని రకాల కార్యక్రమాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. లేకుండా రాజ్యాంగం పట్ల ఓటు హక్కు వినియోగం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కల్పించుకోవాలన్నారు అనంతరం క్యాబినెట్ ఎన్నికల విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బ్యాడ్జిలు ధరింపజేసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, కోఆర్డినేటర్స్, సాయి కృష్ణ,శ్యామల,శిరీష, లక్పతి,ఏవో ఆదిల్, అకాడమిక్ డీన్ వంశీ రమణ చారి,వైస్ ప్రిన్సిపాల్, అనూష,కరుణశ్రీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ హత్య కేసు

**ఆప్ మాజీనేత తాహిర్ హుస్సేన్‌కు జీవితఖైదు**

**న్యూఢిల్లీ,జూలై31(జై భీమ్ న్యూస్):**

ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ అంకిత్ శర్మ హత్య కేసులో ఆప్ మాజీ నేత తాహిర్ హుస్సేన్‌కు ఢిల్లీ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. 2020 నాటి ఢిల్లీ అల్లర్లలో అంకిత్ శర్మ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసు అత్యంత అరుదైనదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అత్యంత క్రూరంగా ఈ హత్య జరిగిందని వ్యాఖ్యానించింది. హత్య తరువాత కూడా మృతుడిపై ద్వేషం తగ్గలేదని నేరం తీరు చూస్తుంటే అనిపిస్తోందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మృతదేహాన్ని ఈడ్చుకుంట తీసుకెళ్లి నాలాలో పడేశారని కోర్టు పేర్కొంది. అయితే, మూకదాడిలో భాగంగా ఈ హత్య జరగడం, ఘటన సమయంలో ప్రచారంలో ఉన్న తప్పుడు సమాచారం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ శిక్ష ఖరారు చేసినట్టు కోర్టు పేర్కొంది. నాటి అల్లర్లల్లో కొందరు అంకిత్ శర్మపై కత్తులు, రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశారు. మరుసటి రోజు ఉదయం మృతదేహం లభించింది. శరీరంపై 54 కత్తి పోట్లు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో తాహిర్ కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. కోర్టు తీర్పుపై తాహిర్ లాయర్ స్పందిస్తూ హైకోర్టులో అప్పీలు చేసుకుంటామని అన్నారు. తనకు న్యాయం కొంత ఆలస్యంగానైనా దక్కుతుందన్న నమ్మకం ఉందని తాహిర్ తెలిపాడు. ఢిల్లీ న్యాయశాఖ మంత్రి కపిల్ మిశ్రా కూడా ఈ తీర్పుపై స్పందిస్తూ తాహిర్‌కు యావజ్జీవం ఖరారు కావడంతో న్యాయం దక్కే దిశగా తొలి అడుగు పడిందని అన్నారు. అంకిత్ హత్య జరిగిన తీరు చూస్తే నిందితులకే మరణ శిక్షే తగినదని అభిప్రాయపడ్డారు. తాహిర్‌కు హైకోర్టులో మరణ శిక్ష పడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు.

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

**ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు**
**పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు**
**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ,జూలై31(జై భీమ్ న్యూస్) :**

కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ÷-లోటింగ్ సోలార్ ప్యాసెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

# మీ కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరు

**భోగాపురం విమనాశ్రాయం ప్రారంభానికి సిద్ధం**
**జగన్‌కు ఎంపి పల్లా శ్రీనివాసరావు హెచ్చరిక**

**విశాఖపట్నం,జులై 31(జై భీమ్ న్యూస్):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరోసారి విరుచుకుపడ్డారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రాకు మణిహారమని గుర్తు పెట్టుకో జగన్ అని అన్నారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. అభివృద్ధిని చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు. కేవలం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ఆటంకం కలిగించేందుకే విశాఖకు జగన్ వచ్చారని ఆరోపించారు. కుతంత్రాలతో అభివృద్ధిని ఆపలేరని పల్లా అన్నారు. రానున్న కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని వెల్లడించారు. గాజువాక నుంచి125, జిల్లా మొత్తం 5000 వేల బస్సుల్లో 5 లక్షల మంది ప్రజలు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రత్యేకంగా దర్శించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టును నిర్మించడం వల్ల అంతర్జాతీయంగా వ్యాపారస్థులు ఉత్తరాంధ్రకు రావడం అలాగే పరిశ్రమలు స్థాపించడానికి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రావడం వల్ల ఎన్నో పరిశ్రమలు వచ్చాయని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్ర.. స్వర్ణాంధ్ర బాటలో వెళ్లి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందన్నారు. ఇకపై ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యా ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగుతాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసు

**రంగనాథ్‌ను తొలగించాంటూ వెలువడ్డ ఉత్తర్వులు**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్):**

హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌ను హైకోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి. హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు అందులో పేర్కొంది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపింది. రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచించింది. టాటా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఈ సందర్భంగా ఉదహరించింది. చట్టపాలన మాత్రమే కొనసాగాలని.. వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణ శాసనం అవుతుందని పేర్కొంది.

# సెప్టెంబర్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

**భారత్ ఆతిథ్యంలో సమావేశాలు**
**హాజరుకానున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్**

**న్యూఢిల్లీ,జూలై31(జై భీమ్ న్యూస్):**

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ త్వరలో భారత్ పర్యటనకు రానున్నారు. 2020లో గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత తొలిసారి జిన్‌పింగ్ భారత్ పర్యటనకు రాబోతున్నారు. సెప్టెంబర్‌లో భారత్‌లో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి రావాల్సిందిగా జిన్‌పింగ్‌కు భారత్ ఆహ్వానం పంపింది. అయితే భారత్ పర్యటనకు జిన్‌పింగ్ సిద్ధంగా ఉన్నట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. గల్వాన్ ఘటన అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కనిష్ట స్థాయికి చేరుకున్న నేపథ్యంలో జిన్‌పింగ్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. బ్రిక్స్ కూటమికి ఈ ఏడాది భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తోంది. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలకు చైనా మద్దతు ప్రకటించిన నేపథ్యంలో.. జిన్‌పింగ్ ఢిల్లీలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉందని ఈ పరిణామాలపై అవగాహన ఉన్న వర్గాలు తెలిపినట్లు సమాచారం. అయితే జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటివరకు చైనా లేదా భారత్ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ బ్రిక్స్ సదస్సుకు హాజరుకావాలని చైనా అధ్యక్షుడికి భారత్ ఇప్పటికే అధికారిక ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సహకారానికి బ్రిక్స్ ఒక ముఖ్యమైన వేదిక అని పేర్కొన్నారు. బ్రిక్స్ సహకారానికి చైనా అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ కూటమి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుందని తెలిపారు. ఈ ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న భారత్.. శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చైనా పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశానికి జిన్‌పింగ్ హాజరుపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. జిన్‌పింగ్ భారత్‌కు వస్తే.. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఆయన చేపట్టే తొలి భారత పర్యటనగా ఇది నిలవనుంది. చివరిసారిగా జిన్‌పింగ్ 2019 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు. ఆ సమయంలో తమిళనాడులోని మామల్లపురంలో ప్రధాని మోడీతో రెండో అనధికారిక శిఖరాగ్ర సమావేశం నిర్వహించారు. అనంతరం 2020లో గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవ డంతో భారత్-చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరోవైపు ప్రధాని మోడీ 2025లో చైనాలో పర్యటించారు. టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ప్రధాని మోడీ చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి.

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా భారత్‌కు వచ్చే అవకాశం ఉందని క్రెమ్లిన్ ఇప్పటికే ధ్రువీకరించింది. బ్రిక్స్ సభ్యదేశమైన ఇరాన్ కూడా సమావేశంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఇరాన్ నుంచి ఏ స్థాయి ప్రతినిధి బృందం హాజరవుతుందన్న విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉండగా.. బంగ్లాదేశ్ కూడా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో అత్యున్నత స్థాయిలో పాల్గొనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు హాజరుకావాలని బంగ్లాదేశ్ ప్రధానికి ప్రధాని మోడీ ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఈ ఆహ్వానాన్ని ప్రస్తుతం సమీక్షిస్తున్నామని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రహ్మాన్ బుధవారం తెలిపారు. బ్రిక్స్ కూటమిలో తొలుత బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్నాయి. 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ దేశాలు బ్రిక్స్‌లో చేరాయి. 2025లో ఇండోనేషియా కూడా కూటమిలో సభ్యత్వం పొందింది. ప్రస్తుతం విస్తరించిన బ్రిక్స్ కూటమికి భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తుండటంతో.. సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న శిఖరాగ్ర సమావేశంపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.

## పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

**తీవ్రంగా ఖండించిన భారత్**

**న్యూఢిల్లీ,జూలై31(జై భీమ్ న్యూస్):**

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్ ఆర్మీ దాడులపై భారత్ తీవ్ర స్థాయిలో స్పందించింది. పౌరులపై పాకిస్థాన్ అరాచకాలను భారత్ ఖండించింది. పీఓకేలో దాడులను అంతర్జాతీయ సమాజం పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది. పాకిస్థాన్‌ను జవాబుదారీగా చేయాలని భారత్ పిలుపునిచ్చింది. స్థానిక మానవ హక్కుల సంఘాలు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ తెలిపిన వివరాల మేరకు.. జులై 27, 28 తేదీల్లో రావల్‌కోట్, మీర్‌పూర్, కోట్లి, ముజఫరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా లాంగ్ మార్చ్ నిర్వహిస్తుండగా పాక్ ఆర్మీ విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో 40 మందికి పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. 100 మందికి పైగా గాయపడ్డారు. పాక్ ఆర్మీ వందలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లకు తరలించింది. పాక్ సైన్యం తమ అరాచకాలను దాచడానికి స్థానిక ఆసుపత్రులు, వీధుల నుంచి అమాయక పౌరుల మృతదేహాలను బలవంతంగా ఎత్తుకెళ్లి మాయం చేస్తోందని జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నేతలు ఆరోపిస్తున్నారు.

## కాశ్మీర్ సిఎం ఒమర్, పాయల్ దంపతులకు విడాకులు

**పరస్పర అవగాహనతో విడాకులకు సుప్రీం అంగీకారం**

**న్యూఢిల్లీ,జూలై31(జై భీమ్ న్యూస్):**

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆయన భార్య పాయల్ అబ్దుల్లా దాంపత్య బంధానికి అధికారికంగా ముగింపు పలికింది. దాదాపు 17 ఏళ్లుగా విడిగా జీవిస్తున్న ఈ దంపతులు పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకోగా, వారి అభ్యర్థనకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. అలాగే ఒకరిపై ఒకరు దాఖలు చేసుకున్న అన్ని న్యాయపరమైన కేసులను ఉపసంహరించుకోవడానికి కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి. ఈ కేసును జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ అలోక్ అరధే ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా ఇరు పక్షాల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఒమర్ అబ్దుల్లా ? పాయల్ తమ మధ్య ఉన్న అన్ని విభేదాలను పరిష్కరించు కున్నారని కోర్టుకు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద పరస్పర అంగీకారంతో వివాహ బంధాన్ని రద్దు చేయాలని కోరుతూ జూలై 22న సంయుక్త పిటిషన్ దాఖలు చేసినట్లు వివరించారు. ఒప్పందంలోని నిబంధనల ప్రకారం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. ఒమర్ అబ్దుల్లా, పాయల్ 1994లో వివాహం చేసుకున్నారు. ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో పనిచేస్తున్న సమయంలో ఇద్దరికీ పరిచయం ఏర్పడి, ఆ తర్వాత వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వీరికి జహీర్, జమీర్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే 2009 నుంచే ఇద్దరూ విడిగా నివసించడం ప్రారంభించగా, 2011లో తమ దాంపత్య జీవితం ముగిసిందని ఒమర్ అబ్దుల్లా బహిరంగంగా ప్రకటించారు. విడాకుల కోసం ఒమర్ అబ్దుల్లా ముందుగా ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించినప్పటికీ, 2016లో ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. అనంతరం ఆయన ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ చేశారు. 2023 డిసెంబర్‌లో హైకోర్టు కూడా ఫ్యామిలీ కోర్టు తీర్పును సమర్థిస్తూ, పాయల్‌కు నెలకు రూ.1.5 లక్షల భరణం, కుమారుడి విద్య కోసం అదనంగా నెలకు రూ.60 వేల చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వును సుప్రీంకోర్టులో సవాలు చేసిన ఒమర్ అబ్దుల్లా కేసు మధ్యవర్తిత్వానికి వెళ్లింది. అక్కడ ఇరు పక్షాలు పరస్పర అవగాహనకు వచ్చి, అన్ని వివాదాలకు ముగింపు పలకడంతో సుప్రీంకోర్టు వారి విడాకులకు అధికారికంగా ఆమోదం తెలిపింది.

## ఉద్యమ సహచరుడిని కోల్పోయా

**పెద్ది మృతికి హరీష్ సంతాపసం**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్):**

ఉద్యమ సహచరుడు, సోదరుడు, మంచి మనసున్న మనిషి పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తీవ్ర దిగ్భ్యాంతికి, విషాదానికి గురిచేసిందని బీఆర్‌ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో మృత్యువును జయించి తిరిగి వస్తారనే ఆశతో మనమంతా ఎదురుచూశాం. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్తను జీర్ణించుకోవడం ఎంతో కష్టంగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన పోరాట యోధుడిగా, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సోదరుడిగా పెద్ది సుదర్శన్ అన్న ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతారని హరీశ్‌రావు అన్నారు. ఆయన మన మధ్య లేకపోవడం బీఆర్‌ఎస్ పార్టీకి, తెలంగాణ సమాజానికి తీరని లోటు అని వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా నాకు ఒక ఉద్యమ సహచరుడిని, ఆత్మీయ సోదరుడిని కోల్పోయిన బాధ ఇది అని అన్నారు. పెద్ది సుదర్శన్ అన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ? వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని హరీశ్‌రావు తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. పెద్ది అన్నకు జోహార్లు తెలిపారు.

## సర్ ప్రక్రియలో దుబ్బాక ముందంజ

**91.21 శాతం డిజిటలైజేషన్ పూర్తి**

**సిద్దిపేట,జూలై31(జై భీమ్ న్యూస్):**

సిద్దిపేట జిల్లావ్యాప్తంగా సాగుతున్న సర్ పక్రియలో అత్యధికంగా దుబ్బాక నియోజకవర్గంలో 91.21 శాతం డిజిటలైజేషన్ పూర్తయి అగ్రస్థానంలో నిలవగా, అత్యల్పంగా సిద్దిపేటలో 83.44 శాతం మాత్రమే నమోదు నమోదైంది. స్థానికంగా శాశ్వతంగా నివసిస్తున్న వారి వివరాల నమోదు వేగంగా పూర్తయినప్పటికీ, ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాలు, పట్టణాలకు వెళ్లిన వారి పత్రాలు తిరిగి రాకపోవడమే ఆలస్యానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గ్రామాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల స్పందన మందకొడిగా ఉంది. రెండేసి చోట్ల ఓట్లు ఉన్నవారు, వలస వెళ్లిన వారు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి తిరిగి ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. బీఎల్‌వోలు నేరుగా ఇళ్లకు వెళ్తున్నా ఓటర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుస్తోంది. చివరి రోజుల్లో ఒకేసారి పెద్ద మొత్తంలో పత్రాలు వస్తే సర్వర్ ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశముందని, ఆగస్టు 1 లేదా 2 నాటికే పత్రాలను అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం రంగంలోకి దిగి అర్హులైన ఓటర్ల నుంచి పత్రాలు సేకరించి బీఎల్‌వోలకు అందజేసేందుకు ప్రయత్నిస్తున్నారు.ఓటర్ల ప్రాథమిక హక్కును తేల్చే సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు చివరి ఘట్టానికి చేరింది. మరో నాలుగు రోజుల్లో గడువు ముగియనుండగా, జిల్లాలో ఇంకా 1.15 లక్షల మంది ఓటర్ల భవితవ్యం ఆన్‌లైన్ కాకుండా కాగితాలకే పరిమితమై ఉంది. ఇప్పటివరకు 87.67 శాతం డిజిటలైజేషన్ పూర్తయినప్పటికీ... పట్టణ ఓటర్ల నిర్లక్ష్యం, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారి దోబూచులాట బీఎల్‌వోలను తీవ్ర ఒత్తిడిలోకి నెడుతోంది. చివరి నిమిషంలో సర్వర్లు మొరాయించే ప్రమాదం ఉన్నందున, ఇప్పుడే స్పందించకపోతే రేపటి జాబితాలో ఓటరుగా పేరు మాయమైనా ఆశ్చర్యం లేదు. జూన్ 25న ప్రారంభమైన సర్ పక్రియకు పెంచిన గడువు మరో నాలుగు రోజుల్లో, అంటే ఆగస్టు 3వ తేదీతో పూర్తికానుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9,92,967 మంది ఓటర్లు ఉండగా, గురువారం నాటికి 8,70,509 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయింది. దీంతో జిల్లాలో నమోదు పక్రియ 87.67 శాతానికి చేరింది. అయితే ఇంకా 1,15,664 ఫారాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉండటంతో, నిర్ణీత సమయంలోగా లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు, బీఎల్‌వోలు శ్రమిస్తున్నారు.

## తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

**పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ సంతాపం**
**పార్టీ అండగా ఉంటుందని చెప్పిన బీఆర్‌ఎస్ అధినేత**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్):**

పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రున్ని ఉద్యమ సహచరున్ని కోల్పోయానని బిఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు పెద్ది అభిమానులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది... కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతితో తన సంతాపాన్ని ప్రకటించారు. ఉద్యమ సహచరున్ని, ఆప్త మిత్రున్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ది మరణం పట్ల కేసీఆర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో, వరంగల్లు జిల్లా ఉద్యమంలో, తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం కొనసాగిస్తూ సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్‌ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కేసీఆర్ గారు కొనియాడారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధి లోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. పార్టీ పట్ల అత్యంత విధేయతతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఒత్తిళ్లు, నాన్-బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయని అన్నారు. పెద్దిని కోల్పోయి శోక తప్త హృదయులై ఉన్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అధినేత సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు, కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నాంపల్లి ఎసిబి కోర్టుకు హాజరైన కెటిఆర్

**ఫార్ములా ఈ రేస్ కేసు తదుపరి విచారణ 25కు వాయిదా**

**హైదరాబాద్,జూలై31(జై భీమ్ న్యూస్):**

ఫార్ములా-ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కార్ రేస్‌తో ఊఓఆంకు రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఈఇక్ష కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకున్నామని కోర్టు తెలిపింది. తదుపరి ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టనుంది. తదుపరి విచారణను ఆగస్టు25వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. కేటీఆర్ లక్ష పూచీకత్తు , 2 షూరిటీస్ సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

# రెండేళ్ల పాలనలపై టిడిప ప్రచారం

**అభివృద్ధి, సంక్షేమాలపై ఇంటింటికి కరపత్రాల పంపిణీ**

**విజయవాడ,జూలై31(జై భీమ్ న్యూస్):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా, పేదలకు గృహాల నిర్మాణం, మహిళా సంక్షేమ పథకాలు, యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలతో కూడిన కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మాజీ గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య మాట్లాడుతూ, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామాల్లో రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు మండల రాజేష్ మాట్లాడుతూ? ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలమని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తాయని చెప్పారు. గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు చల్లగాలి సునీల్ మాట్లాడుతూ? ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేర్చడంతో పాటు పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ నాయకుడు చిలువూరి ప్రభాకర్, తెలుగు యువత గ్రామ అధ్యక్షుడు కొమ్ము ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

## 3న అగాధ ట్రైలర్ విడుదలకు సన్నాహాలు

సీనియర్ దర్శకుడు, నిర్మాత ఎంఎస్ రాజు మరోసారి దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'అగాధ'. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఆగస్టు 3 మధ్యాహ్నం 12 గంటలకు 'అగాధ' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ ద్వారా సినిమా కథ, ఆధ్యాత్మిక నేపథ్యం, మిస్టరీ ఎలిమెంట్స్‌పై మరింత స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ట్రైలర్ ఉండబోతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అజయ్ కెఆర్ సమర్పిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను ఎంఎస్ రాజు స్వయంగా నిర్వహించడం విశేషం. తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించిన ఆయన, ఈసారి విభిన్నమైన ఆధ్యాత్మిక థ్రిల్లర్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్లతో పాటు శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, సిజ్జు, రోషన్, శ్రేయా రాణి రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని చిత్రబృందం చెబుతోంది. భారీ స్థాయిలో రూపొందిన 'అగాధ' చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుండటంతో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ట్రైలర్ విడుదల అనంతరం మరింత దూకుడుగా ప్రమోషన్స్ నిర్వహించనుంది. మిస్టరీ, ఆధ్యాత్మికత, థ్రిల్లింగ్ అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన ఈ చిత్రం ఎంఎస్ రాజుకు దర్శకుడిగా మరో విజయాన్ని అందిస్తుందా అనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.

## రామాయణ మూవీలో డ్రెస్సింగ్‌పై సోషల్ మీడియాలో రచ్చ

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' ట్రైలర్ విడుదలైనప్పటి నుంచీ పలు అంశాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. తాజాగా ఈ చిత్రంలో రాణి కైకేయి పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటి లారా దత్తా తొలి లుక్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. త్రేతాయుగంలో సాగిన పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో, లారా దత్తా ధరించిన మోడ్రన్ డిజైనర్ బ్లౌజ్, స్టైలిష్ హెయిర్‌స్టైల్ పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. త్రేతాయుగ కాలానికి తగినట్లుగా కాకుండా, ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా నీట్‌గా కుట్టిన డిజైనర్ బ్లౌజ్, హెయిర్, సెలూన్ స్టైల్ హెయిర్‌స్టైల్‌తో లారా కనిపించడంపై విమర్శలు వస్తున్నాయి. త్రేతా యుగంలో ప్లెయిన్ రా సిల్క్ చీరలు, హెవీ స్టోన్ ఎంబ్రాయిడరీ, కాంట్రాస్ట్ బ్లౌజ్‌లు ఎవరూ డిజైన్ చేసేవారు? అంటూ కొందరూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక లారా దత్తా లుక్ చూస్తుంటే రామాయణంలా కాకుండా, ఏవో ఏక్తా కపూర్ టీవీ సీరియల్ షూటింగ్‌లో పాల్గొన్నట్లుగా ఉందని మరికొందరు కామెంట్ చేశారు. ఇక సినిమా మేకర్స్ తీసుకున్న ఈ సృజనాత్మక స్వేచ్ఛ, కాస్ట్యూమ్ డిజైన్ పై వస్తున్న విమర్శలపై చిత్ర యూనిట్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి! మహర్షి వాల్మీకి రామాయణం, తులసీదాస్ రామచరితమానస్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రణబీర్ కపూర్, యశ్, సాయి పల్లవి, రవి దూబే, అరుణ్ గోవిల్, వివేక్ ఒబెరాయ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా 2026 దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## వారణాసి వాయిదా ప్రచారాలకు చెక్

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మెగా ప్రాజెక్ట్ వారణాసిపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వాయిదా ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడింది. ఈ సినిమా ప్రకటించిన తేదీకే విడుదల కానుందని చిత్ర యూనిట్‌కు చెందిన విశ్వసనీయ వర్గాలు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అభిమానుల్లో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా జోనాస్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ ముగ్గురు స్టార్‌ల కలయికతో పాటు రాజమౌళి దర్శకత్వం కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో పలు కథనాలు వైరల్ అయ్యాయి. భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృత స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా విడుదల తేదీ మారొచ్చని ప్రచారం జరిగింది. అయితే చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం అలాంటి పరిస్థితి ఏదీ లేదని, సినిమా ముందుగా ప్రకటించినట్లుగానే 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రణాళిక ప్రకారమే కొనసాగుతున్నాయని సమాచారం. ఇప్పటికే కీలక షెడ్యూళ్లు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చిత్రబృందం పని చేస్తోందని తెలుస్తోంది. 'వారణాసి' విడుదలకు ఇంకా 250 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అభిమాను ల్లో ఉత్సాహం మరింత పెరిగింది. రాజమౌళి ప్రతి సినిమాను అంతర్జాతీయ స్థాయిలో రూపొందించే తీరు, మహేష్ బాబు తొలిసారి ఆయన దర్శకత్వంలో నటిస్తుండటం, ప్రియాంక చోప్రా రీఎంట్రీ వంటి అంశాలు ఈ చిత్రాన్ని మరింత ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. భారీ బ్జడెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టుకు తీసుకెళు _ందనే అంచనాలు ఉన్నాయి. విడుదల తేదీపై స్పష్టత రావడంతో ఇకపై చిత్రబృందం నుంచి టీజర్, పోస్టర్లు, ఇతర ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన వరుస అప్‌డేట్లు వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.






# తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నటనలో అడుగుపెట్టా

### అందాల తార ప్రీతి ముకుందన్ అంతరంగం

తాను నటనని కెరీర్‌గా ఎంచుకోవడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని అందాల తార ప్రీతి ముకుందన్ అభిప్రాయపడింది. ఇటీవల 'బ్లాస్ట్', 'హృదయం మురళీ'లాంటి చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో కనిపించి ఆకట్టుకుంది ప్రీతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మొదటి ఆడిషన్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర సంగతిని పంచుకుంది. మా ఫ్యామిలీలో అందరం చదువుపైనే ఎక్కువ దృష్టి పెట్టే వాళ్లం. మా వాళ్లు చదువులో నన్ను ఎంతగా ప్రోత్సహించేవారో.. నేను నా మనసుకు నచ్చినట్టు కూడా నడుచుకోవాలని అంతే పట్టుదలతో ఉండేవారు. అందుకే కెరీర్ ప్రారంభంలో కొంత కాలం మోడలింగ్ చేశాను. 18 ఏళ్ల వయసులోనే నాకు ఓ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడు నటనపై నాకంత నమ్మకం లేక ఆడిషన్ ఇవ్వలేనని చెప్పేశా. కానీ మా అమ్మానాన్న 'నువ్వు ఇది ఎందుకు ప్రయత్నించకూడదని ఆడిషన్‌కు వెళ్లమని ప్రోత్సహించారు. దాంతో ఆడిషన్‌లో నా వంతు నేను ప్రయత్నించాను కానీ, ఆ పాత్ర దక్కలేదు. కానీ నా తల్లిదండ్రులు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన క్షణమది. చిత్రపరిశ్రమ ఓ కొత్త ప్రపంచం. మా వాళ్లకి దాని గురించి ఏ మాత్రం తెలియదు కానీ, మనసుకి నచ్చింది చేయమని చెప్పడంతోనే నా ప్రయాణం మొదలైంది. ఆ తర్వాతే నెమ్మదిగా నటన పట్ల అభిరుచి పెరిగి, సినిమాని ప్రేమించడం మొదలు పెట్టానని అంది.

## దీపావళి బరిలో సూర్య 47 మూవీ

కథానాయకుడు సూర్య ఇటీవలే 'కరుప్పు' సినిమా విజయంతో తదుపరి చిత్రాల విషయంలో జోరు పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఆయన... మమితా బైజు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో ప్రేక్షకుల్ని మరోసారి పలకరించనున్నారు. అయితే తాజాగా సూర్య, కథానాయిక నజ్రియా జంటగా రూపొందుతున్న 'సూర్య 47' చిత్రం కూడా విడుదల తేదీని ఖరారు చేసుకున్నట్లు తెలిసింది. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని చిత్రబృందం దీపావళికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. దీపావళికి విడుదల ఖరారైతే ఈ ఏడాది సూర్య ఖాతాలో మూడు చిత్రాలు చేరనున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో నస్లేన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు.

